అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

## రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు

న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ:నూతన పన్ను విధానం కింద రూ.12 లక్షల లోపు వార్షికాదాయం కలిగిన వారికి పన్ను మినహాయింపును ఇస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దీని వెనుక అసలు ఉద్దేశ్యం వేరేగా ఉందని తెలుస్తోంది. దేశంలోని హెచ్చు ద్రవ్యోల్బణం నేపథ్యంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. మధ్యతరగతి, వేతన జీవుల ఆదాయాలు తగ్గిపోయాయి. దీంతో వస్తువులకు డిమాండ్ తగ్గింది. ఈ క్రమంలో ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడింది. అమ్మకాలు, ఉత్పత్తి లేక కార్పొరేట్ల ఆదాయాలు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనివార్యంగా పన్ను శ్లాబుల్లో మార్పులు చేయాల్సి వచ్చిందనేది సుస్పష్టం. పన్ను వ్యవస్థను సరళతరం చేయడానికి, పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడానికి పన్ను శ్లాబును పెంచామని మంత్రి సీతారామన్ పేర్కొన్నారు. కొత్త పన్ను విధానం ఆకర్షణీయమైన పన్ను రేట్లను అందిస్తుందన్నారు. నూతన పన్ను విధానం ప్రకారం.. ఏడాదికి రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్న వ్యక్తులు ఎలాంటి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపును పొందవచ్చు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్..

బీజాపూర్ :అమృత్ తెలంగాణ: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై ఉక్కుపాదం కొనసాగుతోంది. బీజాపూర్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని గంగలూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో వెస్ట్ బస్తర్ డివిజన్‌కు చెందిన మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో భద్రతా దళాలు అక్కడ గాలింపు చర్యలు ప్రారంభించాయి. డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టిఎఫ్ బలగాలు సం యుక్తంగా ఈ గాలింపు చర్యల్లో పాల్గొన్నాయి. వీరిని చూసిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. దీంతో భద్రతా సిబ్బంది కూడా ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఉదయం 8:30 గంటలకు ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్ రాత్రి తరువాత కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో ఉన్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతోందని తెలిపారు. ఘటనా స్థలంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

సంపుటి: 01 సంచిక : 133. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.02.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# కార్పొరేట్ల బడ్జెట్

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: పేద, సామాన్యులకు మాటలు చెప్పి.. కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తలకు మూటలు కట్టబెట్టే మోడీ ప్రభుత్వం తాజా బడ్జెట్‌లోనూ అదే పరంపరను కొనసాగించింది. ఎన్నో ఏళ్ల నుంచి ఆదాయపు పన్ను పరిమితులను పెంచాలనే ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల డిమాండ్ వస్తుండడంతో తాజాగా రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపును ఇచ్చింది. ఆర్థిక సంవత్సరం 2025-26కు గాను రూ.50,65,345 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఇందులో అధిక భాగం పారిశ్రామిక వర్గాలకే దక్కింది. ”దేశమంటే మట్టి కాదోరు.. దేశమంటే మనుషులోరు” అన్న గురజాడ సూక్తితో బడ్జెట్‌ను ప్రారంభించారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నామని మాటలు చెప్పారు గానీ.. వారికి ఇచ్చే కేటయింపుల్లో భారీగా కోత పడ్డాయి. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థల్లోని రూ.47,000 కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించింది. భారత బీమా రంగంలోకి 100 శాతం ఎఫ్‌డిఐలను అనుమతిస్తూ. దేశీయ బీమా సంస్థల ఉనికిని ప్రమాదంలో పడేసింది. మరోవైపు అణు విద్యుత్, మౌలిక వసతుల కంపెనీలు, మెడికల్ టూరిజం, సోలార్, విద్యుత్ వాహనాలు, షిప్‌ల తయారీ, టెలికం రంగాల్లోని పారిశ్రామిక వర్గాలకు భారీ మద్దతును ప్రకటించి.. కార్పొరేట్ల పట్ల తన ప్రేమను ప్రదర్శించింది. మరోవైపు సున్నా శాతం పేదరికం లక్ష్యమంటూనే పేదల కోసం తీసుకున్న చర్యలను మాత్రం వెల్లడించలేదు.

ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే విపక్షాలు ఆందోళనకు దిగాయి. ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా తొక్కిసలాట, మృతుల ఘటనపై తొలుత చర్చించాలని నినాదాలు చేశారు. సభ్యుల ఆందోళన మధ్యనే మంత్రి బడ్జెట్ ప్రసంగంను ప్రారంభించారు. తమ డిమాండ్‌ను అంగీకరించకపోవడంతో కాసేపటికే ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దాదాపు గంట పావు పాటు చేసిన ప్రసంగంలో అత్యధిక సమయం పరిశ్రమలు, వాటికి ప్రోత్సాహాలపైనే మాట్లాడారు. సంస్కరణల పదాలను 30 సార్లు, పన్ను పదాన్ని 87 సార్లు, ఎంఎస్‌ఎంఇ పదాన్ని 15 సార్లు, ఎగుమతులు పదాన్ని 11 సార్లు వాడారు.

సీతారామన్ తన 8వ బడ్జెట్ ప్రసంగంలో.. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటని అన్నారు. సున్నా శాతం పేదరికమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఎట్టకేలకు మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగుల డిమాండ్‌ను మోడీ సర్కార్ పరిగణలోకి తీసుకుంది. గత పదేళ్ల నుంచి ఆదాయపు పన్ను పరిమితులను పెంచాలనే డిమాండ్ ఉండగా.. తాజాగా రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపును ఇస్తున్నట్లు బడ్జెట్‌లో సీతారామన్ ప్రకటించారు. దీనికి సంబంధించి మరో వారం తరువాత ఓ బిల్లును తీసుకురానున్నట్లు ప్రకటించారు.

ప్రపంచ వ్యాప్తంగా వృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు కనబర్చుతుందన్నారు. దేశంలో వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తామన్నారు. 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూర్చుతామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతామన్నారు. పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. యూరియా ఉత్పత్తిని పెంచుకోవడానికి ఈశాన్య రాష్ట్రాల్లో కొత్త కర్మాగారాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

‘ఎస్‌ఎంఇలకు ఇచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచుతున్నాం. స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంపు. బొమ్మల తయారీకి ప్రత్యేక పాలసీని రూపొందిస్తాం. ఎంఎస్‌ఎఇలకు రూ.10వేల కోట్లతో ఫండ్ ఏర్పాటు. సూక్ష్మ, చిన్న సంస్థలకు తొలి ఏడాది 10 లక్షల వరకు క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఇలకు రూ.1.5 లక్షల కోట్ల నిధులు కేటాయిస్తాం. ఎగుమతులు పెంచేలా ఎంఎస్‌ఎంఇ, వాణిజ్య శాఖల ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేయనున్నాం. క్లీన్‌టెక్ మిషన్ కింద సోలార్, ఇవి, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని కల్పిస్తాం. నేషనల్ మానుఫాక్చరింగ్ మిషన్ కింద పరిశ్రమలకు మద్దతును



అందిస్తాం. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచాలని నిర్ణయించాం. చిన్న స్థాయి అణు రియాక్టర్ల కోసం జాతీయ అణుశక్తి మిషన్ ద్వారా 2030 నాటికి నాలుగు చిన్న, మధ్యస్థాయి రియాక్టర్ల ఏర్పాటు చేయనున్నాం. రూ.20వేల కోట్లతో నేషనల్ న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా 2047 నాటికి 100 గిగావాట్ల అణువిద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాము. ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ టూరిజంను ప్రోత్సహిస్తాం” అని సీతారామన్ తన బడ్జెట్‌లో పేర్కొన్నారు.

”అన్ని స్కూళ్లకు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించనున్నాం పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపు. విద్యా రంగంలో ఎఐ వినియోగం. కోటి మంది గిగ్ వర్కర్లకు పిఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా పథకం కల్పించనున్నాము. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివద్ధి చేస్తాం. బిహార్‌లో మఖనా రైతుల కోసం ప్రత్యేక బోర్డు చేస్తాము” అని సీతారామన్ తెలిపారు.

బడ్జెట్‌లోని ప్రధాన గణాంకాలు..

రెవెన్యూ వసూళ్లు రూ.34,20,409 కోట్లుగా ఉండొచ్చని అంచనా. పన్ను వసూళ్లు రూ.28,37,409 కోట్లు, పన్నేతర వసూళ్లు రూ.5,83,000 కోట్లు, మూలధన వసూళ్లు రూ.16,44,936 కోట్లు. మొత్తం ఆదాయం రూ.50,65,345 కోట్లుగా చూపగా.. మొత్తం వ్యయం రూ.50,65,345 కోట్లుగా తెలిపింది.

కేటాయింపులు..

రక్షణ శాఖకు రూ.4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.2,66,817 కోట్లు, హెూంశాఖకు రూ.2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1,71,437 కోట్లు, విద్యకు రూ.1,28,650 కోట్లు, ఆరోగ్యానికి రూ.98,311 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.96,777 కోట్లు, ఐటి టెలికంకు రూ.95,298 కోట్లు, విద్యుత్‌కు రూ.81,174 కోట్లు, వాణిజ్యం, పరిశ్రమలకు రూ.65,553 కోట్లు, సామాజిక సంక్షేమానికి రూ.60,052 కోట్లు, వైజ్ఞానిక విభాగాలకు రూ.55,679 కోట్లు చొప్పున కేటాయింపులు జరిపారు.

ఆశలు నెరవేర్చే బడ్జెట్ : ప్రధాని మోడీ


ఇది 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్. పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి. వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయిస్తుంది. అన్ని రంగాల్లో యువతకు అవకాశాలను కల్పించాం. ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిన బడ్జెట్ ఇది. రూ.12 లక్షల ఆదాయం వరకూ ఎలాంటి పన్ను లేదు.

మోసపూరిత పద్దు : ఖర్గే

ప్రజలను మోసగించేలా రూపొందించిన బడ్జెట్ ఇది. పదేళ్లల్లో రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసి, ఇప్పుడు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చామని కేంద్రం వంచిస్తోంది. సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని కేంద్రం బుకాయిస్తోంది. యువత, మహిళలకూ మొండి చేయి చూపించారు. దళితులు, మైనార్టీలు, బిసిలకు విద్య, ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన లేదు. పెట్టుబడుల్ని పెంచేందు చర్యలు లేవు.

# ప్రజలను మోసం చేసే విధంగా కేంద్ర బడ్జెట్ : ఖర్గే

ఢిల్లీ:అమృత్ తెలంగాణ: కేంద్ర బడ్జెట్ ప్రజలను మోసం చేసే విధంగా ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. గత పదేళ్లలో మధ్యతరగతి ప్రజల నుంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు మాత్రం రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. అనేక పాపాలు చేసిన తర్వాత భక్తి మార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా బీజేపీ తీరు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈరోజు ఆయన ఎక్స్ వేదికగా బడ్జెట్‌పై స్పందిస్తూ, యావత్ దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో బిజీగా ఉందని విమర్శించారు. పన్ను మినహాయింపుతో సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని బీజేపీ చెబుతోందని, దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పోరాడుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం ప్రశంసల కోసం తాపత్రయపడుతోందని అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువత ప్రస్తావన లేదని, మహిళా సాధికారత లేదని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న దిశగా చర్యలు లేవని ఆయన విమర్శించారు. ప్రయివేటు పెట్టుబడులు పెంచేందుకు ఎలాంటి చర్యలు ప్రకటించలేదని మండిపడ్డారు.



ఎగుమతులు, పన్ను శ్లాబులఅంశాలను ప్రస్తావించడం ద్వారా కేంద్రం తమ వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తోందని ఆయన అన్నారు. వైద్యారోగ్య రంగానికి అరకొర కేటాయింపులు పేదల ఆరోగ్యాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. వైద్యం పేరుతో కార్పొరేట్, ప్రయివేటు దోపిడీ పెరిగిన నేపథ్యంలో %ొ%దాన్నుంచి పేదలకు, మధ్యతరగతి ప్రజలకు భరోసా కల్పించాల్సిన సర్కారు ఆ దిశగా ప్రాధాన్యతనివ్వలేదు. కనీసం 5 నుంచి 10 శాతం వైద్యారోగ్య రంగానికి కేటాయింపులు జరపాలని ప్రజారోగ్య ఉద్యమకారులు, సంఘాలు అనేక సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్‌ను ఈ సారి కూడా పెడచెవిన పెట్టింది. రూ.50 లక్షల కోట్లకుపైగా బడ్జెట్ ప్రవేశపెడితే అత్యంత కీలకమైన ప్రజల ఆరోగ్య రంగానికి రూ.98 వేల కోట్లు (1.8 శాతం)తో సరిపెట్టింది. డిమాండ్‌కు, చేసిన కేటాయింపులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉంది. దీంతో పేదల ఆరోగ్యానికి పెద్దగా మేలు కలిగేది ఏమి లేదని నిపుణులు చెబుతున్నారు.కేటాయింపుల్లో ఎక్కువ శాతం ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణకే సరిపోయేలా ఉన్నాయి. డిజిటల్ హెల్త్, ఆయుష్మాన్ భారత్ వంటి వాటికి కేటాయింపులు చేసినా వీటితో కార్పొరేట్లకే ప్రయోజనం కలుగనున్నది. దీంతో ఈ కేటాయింపులతో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తదితర ఆస్పత్రులను కొత్తగా మంజూరు, నిర్మాణాలకు ఉపయోగపడేది సందేహాస్పదమే. వైద్య సీట్లను ఐదేళ్లలో 75 వేలకు పెంచనున్నట్టు ప్రతిపాదించినా, దీంతో ఇప్పటికిప్పుడు పేద రోగులకు ఒనగూరే ప్రయోజనం కనిపించడం లేదు. దీంతో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కూడా ఆరోగ్య రంగంలో కొత్తగా ప్రాజెక్టులు చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు.

# రాజకీయ లబ్దే లక్ష్యం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి సారించారు. అవన్నీ పాలక పక్షానికి రాజకీయ లబ్ధి చేకూర్చేవే. మధ్య తరగతి ప్రజలకు చేరువయ్యేందుకు ఆమె తన బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించారు. ముఖ్యంగా ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వేతన జీవుల ఓట్లు దండుకునేందుకు మునుపెన్నడూ లేని విధంగా వారికి ఆదాయపన్ను మినహాయింపులు ఇచ్చారు. తద్వారా ఎన్డీఏ ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి ప్రజల పక్షానే ఉన్నదని చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఈ ఏడాది చివర్లో బీహార్‌లో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కీలక మిత్రపక్షమైన జేడీయూని ప్రసన్నం చేసుకునేందుకు ఆ రాష్ట్రంపై వరాల జల్లులు కురిపించారు. ఆమె తన బడ్జెట్ ప్రసంగంలో బీహార్ పేరును ఆరుసార్లు ప్రస్తావించారు. పనిలో పనిగా మిథిలాంచల్‌నూ (ఉత్తర బీహార్) గుర్తు చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్‌లో ఫుడ్



టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేస్తామని, రైతుల ఆదాయాన్ని పెంచుతామని, యువతకు నైపుణ్యాన్ని కల్పిస్తామని, మఖనా బోర్డును ఏర్పాటు చేస్తామని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మిస్తామని, పాట్నా ఎయిర్‌పోర్టును విస్తరిస్తామని.ఇలా హామీలు ఇచ్చుకుంటూ పోయారు. మిథిలాంచల్‌లో పశ్చిమ కోసీ కెనాల్ ప్రాజెక్ట్, ఐఐటీ పాట్నాలో మౌలిక సదుపాయాల పెంపు వంటివి కూడా ఈ హామీల జాబితాలో ఉన్నాయి. దేశంలో వ్యావసాయకంగా వెనుకబడిన వంద జిల్లాలను గుర్తించి అక్కడ వ్యవసాయాభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకం 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆమె చెప్పారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ.7 లక్షలకు పెంచుతామని కూడా తెలిపారు.

# గద్దర్ పేరు ఉచ్చరించేలా చేస్తా

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ‘గద్దర్ పేరు ఉచ్చరించేలా చేస్తా. మీ పార్టీ కార్యాలయం ఉన్న కాలనీకి ఆయన పేరు పెడతాం. అప్పుడు అడ్రస్ రాసుకోవాలంటే గద్దర్ పేరు తలవకతప్పదు. సైద్ధాంతిక విభేదాలు ఉన్నంత మాత్రాన, వ్యక్తుల గౌరవాన్ని, వారి సామాజిక కృషిని తగ్గించాలని చూడటం మూర?త్వం అవుతుంది’ అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాలు ఎక్కడికక్కడ విడిపోతే కేంద్రం మిథ్య అనే విషయాన్ని సదరు నాయకులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ‘గద్దర్‌ను గేటు బయట పడిగాపులు కాసేలా చేసిన వ్యక్తి ఉన్న భవనంలో ఇప్పుడు ఆయన వారసులు ఉంటున్నారు. ఆ వ్యక్తి తనను ఎవరైనా వచ్చి పలకరిస్తారేమో అని చకోర పక్షిలా ఎదురు చూస్తున్నాడు. మీక్కూడా అదే గతి తప్పదు. వచ్చే ఎన్నికల్లో మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయం. అప్పుడు మేమే రాహుల్‌గాంధీతో మాట్లాడి, మా గద్దర్ అన్నకు పద్మ అవార్డు తెచ్చుకుంటాం’ అని అన్నారు. గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారంనాడిక్కడి రవీంద్రభారతిలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రాలు ఎక్కడికక్కడ విడిపోతే కేంద్రం మిథ్య అనే విషయాన్ని సదరు నాయకులు గుర్తుంచుకోవాలనీ, అంతటి అధికార అహంకారం మంచిది కాదని హితవు పలికారు. గాంధీజీనే గుర్తించని వారు ప్రజాభీష్టం మేరకే ప్రభుత్వాలు నడవాలన్నారు. గద్దర్ మరణం తర్వాత ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియకుండా, హడావిడిగా అంత్యక్రియలు చేయాలని అప్పటి ప్రభుత్వం ప్రయత్నించిందని తెలిపారు. తానే ముందుండి గద్దర్ భౌతికకాయాన్ని ఎల్‌బీ స్టేడియంకు తరలించాననీ, లక్షలాదిమంది ఘనంగా ఆయనకు నివాళులు అర్పించారని గుర్తుచేసుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వందేండ్ల చరిత్రలో ఒక్కసారి కూడా దళితుడికి వైస్ చాన్సలర్ (వీసీ) పదవి దక్కలేదనీ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అక్కడే చదివిన వ్యక్తిని వీసీని చేశామన్నారు. అంబేద్కర్ యూనివర్సిటీకి కూడా అక్కడ చదివిన వ్యక్తే వీసీ అయ్యారన్నారు. వీసీల నియామకంలో సామాజిక న్యాయాన్ని పాటిస్తున్నామని చెప్పారు. పద్మ అవార్డుల కోసం గోరేటి వెంకన్న, అందెశ్రీ, గద్దర్, జయధీర్, చుక్క రామయ్య పేర్లను కేంద్రానికి పంపామన్నారు. వీరేవరూ తమపేర్లను పంపమని ప్రభుత్వాన్ని కోరలేదనీ, తెలంగాణ సమాజంతో వారికున్న అనుబంధాన్ని గుర్తించాలనే ఉద్దేశ్యంతో తానే వారి పేర్లను పంపానని వివరించారు. కానీ పొరుగురాష్ట్రానికి ఐదు అవార్డులు ఇచ్చి, తెలంగాణను కేంద్ర ప్రభుత్వం అవమానపరిచిందని అన్నారు. చేసిన తప్పులు సరిదిద్దుకోకుండా కేంద్రమంత్రి మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఎంతోమంది




యువతకు గద్దర్ స్ఫూర్తిని ఇచ్చారనీ, సిద్ధాంతాలు వేరైనంత మాత్రాన వ్యక్తుల్ని తక్కువచేసి మాట్లాడితే, వారి స్థాయి ఏమీ తగ్గదని స్పష్టం చేశారు. ఇష్టం ఉన్నా లేకున్నా గద్దర్‌ను సిద్ధాంతకర్తగానే చూడాలని చెప్పారు. నెక్లెస్‌రోడ్డులో గద్దర్ మెమోరియల్ నిర్మాణం కోసం నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉగాదికి గద్దర్ పేరుతోనే అవార్డులు ఇస్తామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గద్దర్ విశ్వమానవుడు అని కీర్తించారు. సమాజ మార్పు కోసం జీవితాన్ని ధారపోసారనీ, ఆయన పాటద్వారానే తెలంగాణ ఉద్యమం ఎగసిపడిందని చెప్పారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర గొప్పదనీ, రాష్ట్ర సాధన తర్వాత ఆయన బాధపడాల్సిన రోజులు రావడం దురదృష్టకరమని అన్నారు. ప్రగతిభవన్ ఎదుట అప్పటి సీఎం కేసీఆర్ అనుమతి కోసం ఆయన్ని గంటల తరబడి నిలబెట్టి, కలిసేందుకు కూడా ఇష్టపడలేదని విమర్శించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మెన్ డీజీ నర్సింహారావు మాట్లాడుతూ తొలి దశ తెలంగాణ ఉద్యమం సమయంలో తాను పదవ తరగతి చదివుతున్నాననీ, సికింద్రాబాద్ కేంద్రంగా ఉద్యమం నడిచేదని ఆ రోజుల్ని గుర్తుచేసుకున్నారు. గద్దర్‌తో పాటు ఇతరులు అల్వాల్‌లో ఉండేవారనీ, పోలీసు కాల్పుల్లో తన సీనియర్ మరణిస్తే, తన తోటి విద్యార్థికి కాళు పోయాయని చెప్పారు. 1972-73 అప్పటి నక్సల్స్ గ్రూపులకు చెందిన హార్ట్ లవర్స్ సంస్థతో కలిసి ఎస్ఎఫ్ఐ పనిచేసిందన్నారు. సరళీకరణ ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాక 1990 దశకంలో గద్దర్ తనపార్టీతో విభేదించి, విశాల ఐక్యవేదిక ఏర్పాటు కోసం కృషి చేశారన్నారు. రాజ్యాంగం-ఎన్నికలు-వామపక్ష సాంస్కృతిక ఉద్యమాల విస్తరణ కోసం కలిసి పనిచేశామని ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.

# అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్

## జిల్లాకు మొండిచేయి చూపిన కేంద్ర బడ్జెట్

### ఎంపీ ,ఎం.ఎల్.లు బడ్జెట్ సవరణ కోసం పట్టుపట్టాలి
### సీసీఐ పరిశ్రమ పునరుద్ధరణ కు ,ఆదిలాబాద్ నుండి
### ఆర్మూర్ రైల్వే లైన్ ,విమానాశ్రయం నిర్మాణం కోసం నిధులు రాబట్టాలి.
### సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్


అమృత్ తెలంగాణ: కేంద్ర బడ్జెట్ మరో సారి జిల్లాకు మొండి చేయి చూపింది .ఈ రోజు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రీ నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన రూ “50,65,345 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా పట్ల బీజేపీ సిత్తశుద్ధి ఏపాటిదో అర్థమౌతుందని అన్నారు . బీహారు రాష్ట్ర0 లో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు కేటాయించారు . ఎంపీ ,ఎం.ఎల్ .ఏ.లను గెలిపించిన జిల్లా ప్రజలను మాత్రం అవమాన పరిశారని ఎద్దేవా చేశారు . జిల్లా ప్రజలు అనేక ఏండ్లుగా ఎదురు చూస్తున్న పై పెండింగ్ ప్రాజెక్టు లకు మోక్షం లభించడం లేదు . గత ఎన్నికల్లో సీసీఐ పరిశ్రమను ప్రారంభిస్తామన్న కేంద్ర హెూమ్ శాఖ మంత్రీ అమీద్ షా ,ఎం.ఎల్ .ఎ. పాయల్ శంకర్ హామీలను నిలబెట్టుకోవాలని హితవు పలికారు.లేని యెడల జిల్లా ప్రజలు బీజేపీ కీ తగిన గుణపాఠం చెపుతారని అన్నారు



డి మల్లేష్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అదిలాబాద్

అభివందనలతో ... దర్శనాల మల్లేష్ జిల్లా కార్యదర్శి సిపిఎం ఆదిలాబాద్ జిల్లా కమిటీ

## తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్యాంసుందర్..




అమృత్ తెలంగాణ: బజార్ హత్నూర్ : మండల తహసీల్దార్ గా ఏ శ్యాంసుందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన గుంజల శంకర్ పదవీకాలం ముగియడంతో జైనథ్ తహసీల్దార్‌గా పనిచేసిన శ్యాంసుందర్ బదిలీపై ఇక్కడకు వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ హీరలాల్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్ రెడ్డి, ఆర్ఐలు శ్యాంసుందర్ రెడ్డి, నర్సింగ్, జూనియర్ అసిస్టెంట్లు కరుణాకర్, మెహరాజ్, సంజీవ్ కుమార్, స్రవంతి, ఆపరేటర్ ఆశన్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని రెడ్డి భవనంలో ఏఐటీయూసీ జైనథ్ మండల ప్రధాన కార్యదర్శి పై. ఆశన్న ఆధ్వర్యంలో భవన నిర్మాణ / కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

అమృత్ తెలంగాణ న్యూస్ : ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్, సిర్ర దేవేందర్, పాల్గొన్నారు ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ గారు సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ఉన్నప్పటికీ కార్మికులకు కార్మిక సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు దీనికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైకిరెనన్నారు. కార్మికుల గుర్తింపు కార్డుల అప్డేట్ రిని వాళ్ళ కోసం నెలల తరబడి కార్మికులను కార్మిక శాఖ అధికారులు సిగ్గుచేటు అన్నారు ఏఐటీయూసీగా మేము డిమాండ్ చేస్తున్నాం వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులను పరిష్కరించాలన్నారు గుర్తింపు కార్డు ఒకసారి ఇచ్చినాక అదే కారుడును లైఫ్ లాంగ్ కొనసాగించేటట్టు చర్యలు తీసుకొని 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ రూపంలో ఇవ్వాలని అలాగే అలాగే ఇతరత్రా సమస్యలను కూడా వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజులలో జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్ మాట్లాడుతూ కార్మికులు ఏకతాటిపై ఉండి మన సమస్యల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తూనే ఈ నెల 8 తారీఖున జైనాథ్ మండల కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంగం మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో వినాయక్, ఆడేళ్లు, గేడం పాచ్చిరాం, రాజేశ్వర్, . ఆశన్న, రమేష్, శంకర్, ప్రతాప్, సర్పరాజ్ ఖాన్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని హమాలీవాడ శ్రీ భక్త మార్కండేయ మందిరం, భీంసరి గ్రామంలోని శ్రీ మార్కండేయ మందిరలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి..



బోరంచు శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న గ్రామ నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్. ఆలయ పూజరులు అర్చన నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట ఆలయ అధ్యక్షులు మాటేటి రాజు, సామల రాజన్న, దాసరి ప్రశాంత్, మెరుగు సాయికృష్ణ, పాకిపాండ్ల రవి,సామల శేఖర్, బత్తుల రాజేష్, భీంసరి ఆలయ సభ్యులుహన్మండ్లు,చిన్నఈరన్న,నీలంరామన్న,పెద్ద ఈరన్న,ఎలిగేటి నర్సింగ్,మల్లయ్య, సంజయ్,. సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి, వెంకటేష్, కుర్ర నరేష్,అనుముల ఉషన్న,ఉదయ్, మల్లయ్య తదితరులు ఉన్నారు

## జర్నలిస్టుకు విజ్ఞన్న యువసేన చేయూత.... రూ 10,000 అందించి అండగా నిలిచిన వినోద్ రెడ్డి

అమృత్ తెలంగాణ కరీంనగర్ న్యూస్ ఎవరికి ఏ ఆపద సంభవించిన నేనున్నానంటూ ఎప్పుడు ముందుంటూ తనకు తోచిన సాయం అందిస్తున్న విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ జర్నలిస్టుకు ప్రమాదం జరిగి కాలు కోల్పోయి దీనస్థితిలో ఉన్న ఆయనకు పదివేల రూపాయలు నగదు అందించి నేనున్నాను అంటూ అండగా నిలిచారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన బందెల రాజశేఖర్ గత రెండు దశాబ్దాలుగా వివిధ దినపత్రికలో పనిచేస్తున్నారు. గత నెల రోల రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడి కాల్ కోల్పోయాడు. విషయం తెలుసుకున్న విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి చిన్నరాతిపల్లి గ్రామంలో ఉన్న బందెల రాజశేఖర్ ను శనివారం సాయంత్రం పరామర్శించారు. బందెల రాజశేఖర్ కు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించి తనకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ బందెల రాజశేఖర్ లాంటి సీనియర్ జర్నలిస్టు ప్రమాదానికి గురై కాలు కోల్పోవడం దురదృష్టకరమైన సంఘటనని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని భవిష్యత్తులో వైద్య ఖర్చుల కోసం తాను కొంత ఆర్థిక సాయం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన వెంట సీనియర్ జర్నలిస్టు దొమ్మటి రాజేష్, వోడ్నాల అజయ్, గూగులోతు రామచందర్, బందెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బి రాజశేఖర్ సీనియర్ జర్నలిస్ట్ కు సహకారం అందజేత

## దమళ్ళ. వెంకటమ్మ దశ దిన కర్మలో వివేక్ వెంకటస్వామి చెన్నూర్ శ్యాసన సభ్యులు K. R నాగరాజు ips, మరియు వర్ధన్నపేట శ్యాసన సభ్యులు పరామర్శించడం జరిగినది.సర్వయ్య sc, st స్టడీ సర్కిల్ రాష్ట్ర కోర్డినేటర్




మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు జిల్లా నాయకులు

అమృత్ తెలంగాణ: మాలసంఘాల jac ఛైర్మెన్. అమ్మదశ దిన కర్మకారాపెల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వారి స్వగ్రామం లో పాల్గొనడం జరిగినది. ఈ యొక్క కారక్రమం లో 1.మన్నే బాబు రావు. జాతీయ మాల మహానాడు జాతీయ ఉపాధ్యేక్షుడు. 2.సింగరపు. రవి ప్రసాద్ హన్మకొండ జిల్ల విజిలన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు 3.అంకేశ్వరపు. రామ చందర్ రావు. గ్రేటర్ వరంగల్ మాల మహానడు అధ్యేక్షులు. 4.బొజ్జం పేట రవి సినీర్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు. 5.తండమళ్ళ. హాసన్ న్యాయవాది. సూర్యాపేట.గార్లు మరియు

మాల సోదరులు ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా మాల సంఘం ముఖ్య నాయకులు మరియు జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ పాల్గొని సర్వయ్య కుటుంబ సభ్యులను పరామర్శి0చారు.

## శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, RDO వినోద్ కుమార్, సంబంధిత అధికారులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 32 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 18 మండలాలలోని 32 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 16417 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. . సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను తప్పిదాలకు తావులేకుండా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7 వ తేదీలోగా పరిష్కరించాలని , పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఫిబ్రవరి 27 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ, వారికిశిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు.


## రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ బేల: న్యూస్ : బేల మండలం శంషాబాద్ కు చెందిన కౌలు రైతు ఖోడే గోవింద్ కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పిల్లల చదువుకు అండగా ఉంటాన్నారు. ఆయనతో జిల్లా అసెంబ్లీ కన్వీనర్ విజయ బోయర్,మండల అధ్యక్షుడు వట్టిపెల్లి ఇంద్ర శేఖర్,మురళీధర్,దత్తా నిక్కం,దర్నె జీవన్,ఖోడే ప్రదీప్, గణేష్,మోరేశ్వర్, ఠాక్రే సందీప్,మాజీ సర్పంచ్ రాకేష్, పొత్ రాజ్ నవీన్,మహేష్, ప్రమోద్ రెడ్డి,పాయల్ సాయి,తదితరులు ఉన్నారు



## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాలలో పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుంచి నోటిఫికేషన్ అమలులోకి వస్తుందని తెలిపారు. 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలాన్నారు. అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరమశివుడు మెచ్చినలి భక్తాగ్రేసుడు మార్కండేయుడు జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పరమశివుని అనుగ్రహంతో అమరజీవిగా వరాలు పొందిన మార్కండేయునీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ అన్నారు. శనివారం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని భాగ్యనగర్ శివ మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రత్యేక పూజలు గావించారు. పద్మశాలి సమాజం తరఫున ప్రతిచోట పట్టణం పల్లెల్లో మార్కండేయ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం పట్ల అభినందించారు. భాగ్యనగర్ ఆలయ కమిటీ ప్రాతినిధ్యం మేరకు ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పెండింగ్ లో ఉన్న నిర్మాణ అభివృద్ధి పనులు ఫలితక దిన పూర్తి చేయాలని ఎండోమెంట్ అధికారులకు సూచించారు. అనంతరం భాగ్యనగర్ పద్మశాలి ఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఘనంగా అభినందించారు. శ్రీ మార్కండేయ జీవిత చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ జిల్లా అధ్యక్షులు బేత రమేష్, తాలూకా అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్, జిల్లా కన్వీనర్ జక్కుల సత్యనారాయణ, చిలుక విలాస్, చిప్ప గంగన్న, దాసరి రమేష్, మాటేటి రాజు, రాకేష్, సాయి కృష్ణ, సాయి ప్రశాంత్, సత్యనారాయణ శ్యామల రాజన్న దాసరి ప్రశాంత్ సాయి కృష్ణ పూజారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# చిల్డ్రన్ హోమ్ లోని 50 మంది పిల్లలకు రగ్గులు పంపిణీ.





భీమవరం అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1. విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరం, రూరల్ మండలం చిన అమిరం గ్రామంలో ఉన్న ఇమ్మానియేల్ చిల్డ్రన్ హోమ్ నందు శీతాకాలం పురస్కరించుకుని చిల్డ్రన్ హోమ్ లోని 50 మంది పిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ ఖాసీం మాట్లాడుతూ పిల్లలు భగవత్ స్వరూపులని, అటువంటి అనాథ పిల్లల ఇబ్బందులను గ్రహించి వారికి అవసరమైన రగ్గులు అందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా జువ్వలపాలెం శాఖ మేనేజర్ జయతు కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. నిర్వాహకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇమ్మానియేల్ చిల్డ్రన్ హోమ్ లోని పిల్లలు విద్యలోనే కాకుండా క్రీడా స్ఫూర్తితో కరాటే రంగంలో నేషనల్ స్థాయిలో కూడా అవార్డులు సాధించారని, వారికి అవసరమైన చలి రగ్గులు బ్యాంక్ ఆఫ్ బరోడా జువ్వలపాలెం బ్రాంచ్ మేనేజర్ కుమార్ ను కోరిన వెంటనే పిల్లలకు సంపూర్ణంగా రగ్గులు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరసవల్లి మణికంఠ వెంకటేష్, ఎర్నెస్ట్ పాల్ లు పాల్గొన్నారు.

# రహదారులు ఆక్రమిస్తే చర్యలు .. ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1. రైతుల పొలాలకు వెళ్లే రహదారులను ఆక్రమణలకు గురి చేస్తే చర్యలు తప్పవని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) హెచ్చరించారు. వీరవాసరం మండలం నవుడూరు గ్రామం రైతులు పంట పొలాలకు వెళ్లే రహదారి ఆక్రమణలకు గురైందని ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకుని వచ్చారు. దీనిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నవుడూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ తహసిల్దార్ స్రవంతి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ






మాచవరంఅమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1. మాచవరం మండలంలో ఫిబ్రవరి ఒకటో తేదీన పంపిణీ చేస్తున్న రేషన్ ప్రక్రియను నేరుగా డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి గారు పరిశీలించారు ఈ సందర్భంగా డిటి స్రవంతి మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అవతల జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు హెచ్చరించారు నేరుగా రేషన్ లబ్ధిదారులను పంపిణీ కార్యక్రమం పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాచవరం సచివాలయం 1 ,2 పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు డీటీ స్రవంతి వెంట వీఆర్వోలు రెవెన్యూ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు


# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగితే కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ గొప్పగా ఉందనడం సిగ్గుచేటు.

## బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు. సీపీఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి గోపాలన్.



భీమవరం అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1. కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను మరోసారి అడియాసలు చేసిందని, కేంద్ర బిజెపి మరోసారి చేసిన ఈ ద్రోహానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి గోపాలన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సీపీఎం జిల్లా కమిటీ తరపున ఆయనొక ప్రకటన విడుదల చేస్తూ కేంద్ర బడ్జెట్లో ఏపికి కేంద్రం మళ్లీ మొండి చేయి చూపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకహోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను ప్రస్తావించకపోవడం అన్యాయమన్నారు. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేకపోవడం బాధాకరమన్నారు. కేంద్రాన్ని నిలదీస్తున్నాము, వినతులు ఇచ్చాము అని ప్రచారం చేసుకునే రాష్ట్ర ప్రభుత్వం తమ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలాన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పుడు కూడా మోడీ ప్రభుత్వం పట్ల రాష్ట్ర ఎంపీలు మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చెయ్యడమే అన్నారు. ఈ దగాకోరు బడ్జెట్ను జిల్లా ప్రజలు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు గతేడాది రూ. 8.622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్లో రూ. 3,295 కోట్లు కేటాయించిందని, అంటే గతేడాది కంటే బడ్జెట్ లో రూ. 5,327 కోట్లను తగ్గించడమే కాకుండా ఆర్భాటంగా ప్రకటించిన రూ. 11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేకపోవడం బిజెపి ద్వంద్వ వైఖరి ప్రజలకు అర్థమవుతోందని విమర్శించారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాత్రం బడ్జెట్ గొప్పగా ఉందనడం సిగ్గుచేటని, స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే అన్నారు. రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టించడం కోసం కేంద్ర మంత్రి వర్మ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనా లేకపోవడం దారుణమన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ ను ఈ బడ్జెట్ గాలికొదిలేసిందని అవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ. 5,512.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ. 5,936 కోట్లు కేటాయించిందని అయితే కనీసం పునరావసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించకపోవడం అన్యాయమన్నారు. 55 వేల కోట్లు తాజా అంచనాలకు 33 వేల కోట్లు తగ్గిందన్నారు. నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గమని, ఈ బడ్జెట్లో జిల్లాకు కూడా కనీసం మేలు చేసేదేమీ లేదని, జిల్లాకు, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై జిల్లా ప్రజలు, సీపీఎం శ్రేణులు నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కంది పంట ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలంటే రైతు సేవా కేంద్రాల్లో పేరు నమోదు చేయాలి. ఏవో రామమ్మ




మాచవరంఅమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1. కంది పండించిన రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామమ్మ సూచించారు శనివారం మాచవరం రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో రైతు ఆధార్ కార్డు రిజిస్టర్ చేసుకొని తేమశాతం 12 వచ్చేవరకు ఆరబెట్టిన కందులను ఏపీ మార్క్ఫెడ్ వారు క్వింటాలకు రూ. 7550 మద్దతు ధర కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు రైతులు గమనించి తమ పేర్లు ఆయా రైతు సేవా కేంద్రాల్లో మా సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు


# మాచవరంలో వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి జ్యోతి ఊరేగింపు





మాచవరం అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1. మాచవరంలో సారంగపల్లి కొండ స్వామి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల దివ్య జ్యోతి ఊరేగింపు కార్యక్రమం శనివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారిని అమ్మవారిని ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసి గ్రామములో మాల ధరించిన తిరుపతమ్మ స్వాములు భజనలు కోలాటం చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి జ్యోతిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి హారతులు అందజేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన టిడిపి ఆర్యవైశ్య నాయకులు మిర్చి వ్యాపారి చిట్టిపోలు నరసింహారావును తిరుపతమ్మ స్వాములు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాల ధరించిన తిరుపతమ్మ స్వాములు పాల్గొన్నారు

# నేను ఎమ్మెల్యేను అయినా ఒకప్పుడు మీలాగా పాఠశాల విద్యార్థిని. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



మాచవరంఅమృత్ తెలంగాణ:ఫిబ్రవరి 1. నేను గురజాల నియోజకవర్గానికి ఎమ్మెల్యే నైనా ఒకప్పుడు మీలాగే పాఠశాల విద్యార్థిని అని నవ్వుతూ ఆప్యాయంగా పాఠశాల విద్యార్థులతో పాటు కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో అని ముందుగా తెలిసేది మన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అని ఈ ఫోటో చూసిన ప్రతి ఒక్కరు అనుకుంటున్నారు మాచవరం మండలం పిల్లుట్ల జీవి జీకే పాఠశాలలో శనివారం జరిగిన పాఠశాల సందర్శన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు హాజరై విద్యార్థితో కలిసి ఆప్యాయంగా భోజనం చేశారు మధ్యాహ్నం భోజనం పథకం చాలా బాగుందని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్ని రకాల పౌష్టిక ఆహారాలను మెనూ ద్వారా విద్యార్థులకు సకాలంలో అందజేయాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు

# 100 సంవత్సరాల చరిత్ర కలిగిన జీవి జీకే హై స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తాం. ఎమ్మెల్యే యరపతినేని





మాచవరం అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పిల్లుట్ల జీవి జీకే హై స్కూల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గురజాల శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు శనివారం ఆ పాఠశాలలో సందర్శించి అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎరపతినేని మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం అంటేనే ఫ్యాక్షన్ ప్రాంతం అని ఒకప్పుడు అనుకునేవారు అది కానీ నేటి ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు నాగార్జున సాగర్ హైవే రోడ్లు అంతర్జాతీయ రైలు మార్గాలు భూగర్భ నిక్షేపాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు రైతులు కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు జీవి జీకే హైస్కూల్లో కావలసిన ప్రహరీ గోడ అదనపు తరగతి గదులు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు అలాగే ఈ పాఠశాలలో ఎంతోమంది చదివి మేధావులై ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారందరూ చెప్పుకునేది మేము చదివింది ఈ పాఠశాలలో అని గర్వంగా చెప్తున్నారని అలాంటి పాఠశాల అభివృద్ధి చేసేందుకు పూర్వపు విద్యార్థులుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు నాకు తెలియజేశారు అన్నారు మనిషి ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని అప్పుడే మనకి గౌరవం దక్కుతుందని ఆయన అన్నారు ఈ పాఠశాలనిర్వహిస్తున్న ధనుంజయ రెడ్డి పాఠశాల యొక్క పరిస్థితి తనకు తెలియజేశారని దీనిపై తిరిగి సమీక్ష నిర్వహించి అభివృద్ధి తీసుకునే ముందుకు తీసుకెళ్తామని అని సందర్భంగా అన్నారు అనంతరం విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించారు విద్యార్థులు ఎమ్మెల్యే ఎరపతినేని పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానించారు అలాగే మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి ఆ గ్రామ సర్పంచ్ లగవరపు శివపార్వతి సాంబశివరావు మరియు మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రాజు మరియు టిడిపి నాయకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాము పరామర్శించిన ఎమ్మెల్యే యరపతినేని





మాచవరం అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1. మాచవరం మండలం కొత్త గణేషన్ పాడు గ్రామాల్లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న స్వర్ణ కృష్ణ కుమారుడు హరి గోపిని గురజాల శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాసరావు పరామర్శించారు బాధ్యత కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు అలాగే అదే గ్రామాల్లో పక్షవాతంతో బాధపడుతున్న చల్లగుంట లక్ష్మణరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న చల్లగుండ్ల పూర్ణయ్య లను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు తన కార్యకర్తకు కష్టం వస్తే నేరుగా ఇంటికి వచ్చే పలకరించే నాయకుడైన ఉన్నారంటే అది ఒక్క గురజాల శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాసరావు ఒక్కరినని అర్థమవుతుంది తిరపతినేని ఆయా గ్రామాల్లో వెళ్తుంటే అడుగడుగునా మహిళలు వృద్ధులు చేతులెత్తి దండాలు పెట్టి బాగున్నావా అయ్యా సీనయ్య అంటూ ఆప్యాయంగా పలకరించారు గురజాల నియోజకవర్గంలో 30 సంవత్సరాలు పైగా సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన ఎరపతినేని ఎప్పటికీ తన కార్యకర్తకు బాగలేదంటే నేరుగా ఇంటికి వెళ్లి మళ్లీ పరామర్శించే మంచి మనసున్న నాయకుడు అని పలువురు ఎరపతినేని అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు చల్లగుండ్ల నరసింహారావు భిక్షమయ్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం







కారంపూడి అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1 పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహకారంతో 300 మందికిఅన్నప్రసాద భోజనాలు పంపిణీకి ఈ వారం దాతలుగా పిన్నిలి నాగరాజు ధర్మపత్ని లక్ష్మీ కోటమ్మ, కల్లూరి రామారావు ధర్మపత్ని హైమావతి, దేవరశెట్టి మల్లికార్జునరావు ధర్మపత్ని పార్వతి దేవి, వెచ్చ సీతారామాంజనేయులు ధర్మపత్ని రాజ్యలక్ష్మి, చిట్టిప్రోలు పూర్ణచంద్రరావు ధర్మపత్ని సంధ్యారాణి, ఉప్పలపాటి అరుణ్ కుమార్ ధర్మపత్ని చండి కుమారుడు వేదాన్స్ సహకారంతో 300 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది .ఈ నారాయణ సేవ కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, భవిరిశెట్టి గురవయ్య, ఇమ్మడిశెట్టి సాంబశివరావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు గుండా నాగ మల్లేశ్వరి, చింతల శారద,పల్లా పద్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఊటుకూరి వెంకాయమ్మ, గుండా మహేశ్వరి, కర్ణ లావణ్య, దేవరకొండ శైలజ, మాలే అలేఖ్య తదితరులు ఈ నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ట్రిపుల్ఐటిలకు నిధుల కొరత

అమృత్ తెలంగాణ:ఫిబ్రవరి1 వేంపల్లె రాష్ట్రంలో రాజీవ్గాంధీవైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధి లోని నాలుగు ట్రిపుల్ఐటిలకు నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయని ఆర్జె యుకెటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజరు కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ఐటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ఐటిలు నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళంలోని ట్రిపుల్ఐటిలకు నూతన భవనాలు, ఇన్ఫ్రాస్టక్చర్, కంప్యూటర్లు, మౌలిక వసతులు, తదితర వాటికి రూ. 300 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గతంలో రూ. 100 కోట్లు అడగగా రూ. 50 కోట్లు జీతాలకే సరిపోయిందన్నారు. ప్రస్తుతానికి ఒంగోలు ట్రిపుల్ఐటికి సంబంధించి నూతన భవనాలు రూ. 200 కోట్లు, శ్రీకాకుళం ట్రిపుల్ఐటికి సంబంధించి రూ. 50 కోట్లు, ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ,ఒంగోలు ట్రిపుల్ఐటిలకు సంబంధించి రూ. 50 కోట్లు అవసరం ఉంద న్నారు. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం పియుసి, ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించి 660 రెగ్యులర్ పోస్టులను భర్తీ చేసేందుకు గ్రీన్ సిగల్ ఇచ్చిందన్నారు. అయితే కొందరు కోర్టుకు పోవడంతో పోస్టుల భర్తీ ఆగిపోయిందని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కోర్టు కేసులను క్లియర్ చేసిన తర్వాతనే రీ-నోటిఫికేషన్ ను ఇచ్చి పోస్టులు భర్తీ చేయాలని ప్రణాళిక రూపొందించనుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నిధులు అంతంత మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు.

# కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వం కళాశాలలో వసతులు

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
## విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి
## తిక్కవరపు రామిరెడ్డి జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1:-ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావులి పేర్కొన్నారు... గురువారం కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.. ముందుగా విద్యార్థులు కళాశాల వార్షికోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.. కళాశాల ప్రాంగణంలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గతంలో ఇదే కళాశాలలో నేను చదువుకున్నానని చెప్పుకోవటానికి చాలా గర్వంగా ఉందని తెలిపారు.. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుఉప ముఖ్యమంత్రి లికొణిదల పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని దానిలో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనం సదుపాయం కల్పించారని తెలిపారు.. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారి ఆశలు నిరాశ చేయకుండా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో మంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని విద్యార్థులకు ఎటువంటి అనుమానాలు ఉన్న వెంటనే అధ్యాపకులకు తెలియజేసి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్, ఎంసెట్ లలో మంచి ర్యాంకులు సాధించి వివిధ హోదాలలో ఉన్నారని మీరు కూడా బాగా చదివి మంచి ఉద్యోగాలు పొంది కందుకూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

ఈ కళాశాల అభివృద్ధికి మరియు మౌలిక వసతులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.. కళాశాలలో బాగా చదువుకొని మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది.. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర షేక్ రఫీ, కూనం నరేంద్ర, షేక్ సలాం మరియు ఇతర పార్టీ నాయకులు, కాలేజీ అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# పట్టణ ప్రజల పరిశుభ్రతకు ప్రాధాన్యత ...

## నీటి కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించటమే ధ్యేయం..
## 19.40 కోట్ల రూపాయలతో 9.6 యమ్ యల్ డి మురుగు నీటి శుద్ధి కర్మాగార శంకుస్థాపన ... ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు...



కందుకూరు అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1- కందుకూరు పట్టణ ప్రజలకు పరిశుభ్రతకు మరియు పట్టణంలో నీటి కాలుష్యం నివారించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణము అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.. కందుకూరు పురపాలక సంఘం పరిధిలో 19.40 కోట్ల స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో మురుగు నీటిని శుద్ధి చేసే 9.6 యమ్ యల్ డి సామర్థ్యంతో నూతనంగా నిర్మిస్తున్న శుద్ధి కర్మాగార కేంద్రానికి గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం దీటైన చర్యలు చేపట్టిందని దానిలో భాగంగానే మురుగునీటి శుద్ధి కేంద్రం కర్మాగారాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీటి శుద్ధి చేయడం అత్యంత అవసరమని కందుకూరు మున్సిపాలిటీ రానున్న కాలంలో ఒక క్లీన్ మున్సిపాలిటీగా మార్చేలా అన్ని చర్యలు తీసుకుంటామని మురుగు నీటిపారుదల సమస్యను తగ్గించేందుకు ఈ శుద్ధి కర్మాగారం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు... మురుగునీటి శుద్ధి కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా అక్కడున్న అధికారులు ఈ శుద్ధి కర్మాగారం లో మురుగు నీటిని శుద్ధి చేసే ప్రక్రియను అధికారులు ఎమ్మెల్యే కి వివరించారు..వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి.ఈ గణపతి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్డేవల్లి వెంకట్రావు, దివి మాధవరావు, నల్లూరి వీరరాఘవులు మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# ఎన్నికల కోడ్ నే పద్యంలో విగ్రహాలకు ముసుగులు





విజయనగరం:అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నిక సందర్భంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీ నాయకుల విగ్రహాలకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో పట్టణ ప్రణాళికా సిబ్బంది గురువారం ఉదయం ముసుగులను తొడిగారు. ఎన్నికల నిబంధనావళి పూర్తయిన కాలం వరకు విగ్రహాలకు ముసుగులను ఉంచుతారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిందని ప్రకటించిన తర్వాత విగ్రహాలకు ముసుగులను తొలగిస్తారు. దీంతో నగరంలో అన్ని రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలకు ముసుగులను తొడిగే ఏర్పాట్లు చేస్తున్నారు.

# విశాఖలో హీరో మోటోకార్ప్ డెస్టినీ 125 వాహనాలు

ఎంవిపి కాలనీ :అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 1ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హీరో మోటోకార్ప్ నూతనంగా రూపొందించిన సరికొత్త డిస్టిడి 125 మోడల్ కు చెందిన 3 వాహనాలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం రీజనల్ డైరెక్టర్ వరా రవీంద్ర ప్రారంభించారు. గురువారం ఉదయం మద్దిలపాలెం సమీపంలోని శ్రీ హర్ష ఆటోమొబైల్ షో రూమ్ లో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీరో సంస్థ గత ఎన్నో ఏళ్లుగా పేద, మధ్య తరగతి వారికి అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ధరలలో హీరో మోటోకార్ప్ వాహనాలు అందిస్తుందని , ఈ నూతన వాహనం వినియోగదారులను ఆకర్షిస్తుందని అన్నారు.

అనంతరం హీరో మోటో కార్ప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అవినాష్ మాట్లాడుతూ ఈ నూతన డెస్టినీ 125 కుటుంబ సమేతంగా ప్రయాణించే దానికి అనుకూలంగా రూపొందించబడిందని అన్నారు. తమ అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ తో పాటు విశాఖ మార్కెట్లో ఇటువంటి వాహనాల కొనుగోలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన అన్నారు. వినియోగదారులకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉండే విధంగా దీన్ని రూపొందించడం జరిగిందని అన్నారు.

# సింగిల్ పీస్ డ్రెస్ లో జగతి మేడం



స్టన్నింగ్ తాజాగా స్టన్నింగ్స్ పిక్స్ షేర్ చేసింది జ్యోతి రాయ్. సింగిల్ పీస్ బ్లాక్ కలర్ డ్రెస్ లో అందాలు ఆరబోసింది. తెలుగులో గుప్పెడంత మనసు సీరియల్ తో ఫుల్ పాపులర్ అయ్యింది కన్నడ బ్యూటీ జ్యోతి రాయ్. హీరో తల్లి పాత్రలో జగతిగా మాతృత్వం కురిపించింది. కొడుకు ప్రేమ కోసం తపించే తల్లిగా ఎమోషన్ పండించింది. ఆ తర్వాత సినిమాలు, వెబ్ సిరీసుల్లో బిజీ అయిన జ్యోతి రాయ్.. గుప్పెడంత మనసు సీరియల్ కి గుడ్ బై చెప్పింది. జగతి పాత్రలో ఆమెను చూసి అంతా పెద్దావిడ అనుకున్నారు. కానీ జ్యోతి రాయ్ సో యంగ్. ఇటీవల తన రియల్ ఏజ్ కూడా రివీల్ చేసింది. తనకు జస్ట్ 30 ఇయర్స్ అంటూ ప్రూఫ్ తో సహా బయటపెట్టింది. మొన్నటి వరకు ఆమెకు 38 ఏళ్లు అని అందరూ భావించారు. అయితే సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది జ్యోతి. గ్లామరస్ ఫొటో షూట్స్ తో అమ్మడు కుర్రాళ్ల గుండెల్లో రేపుతోంది. ఫ్లవర్ కంటే సుకుమారంగా.. తాజాగా స్టన్నింగ్స్ పిక్స్ షేర్ చేసింది జ్యోతి రాయ్. సింగిల్ పీస్ బ్లాక్ కలర్ డ్రెస్ లో అందాలు ఆరబోసింది. సూపర్ గ్లోయింగ్ స్కిన్ తో మైమరిపిస్తోంది. చిన్న చిరునవ్వుతో ఫిదా చేస్తోంది. అందమంతా తనలోనే ఉన్నట్లు కనిపిస్తోంది. కొంటె చూపుతో అట్రాక్ట్ చేస్తోంది. బ్యూటీ అనే పదానికి ఇమేజ్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. కర్ణాటకకు చెందిన జ్యోతి రాయ్ మోడల్ గా కెరీర్ ను మొదలు పెట్టింది. తనదైన గ్లామర్ తో మాయ చేసింది. బందె బరాటవ కాలా సీరియల్ తో నటిగా ప్రయాణాన్ని ప్రారంభించింది. దక్షిణాదిలో వరుసగా సీరియళ్లు చేస్తూ పాపులర్ అయిన జ్యోతి రాయ్.. అప్పట్లోనే కన్యాదానంతో తెలుగులోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని గుప్పెడంత మనసుతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. రెండు దశాబ్దాలుగా వరుస పెట్టి సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్ లు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతున్న జ్యోతి రాయ్ ఇప్పుడు.. నో మోర్ సీక్రెట్స్ , ప్రెట్టీ గర్ల్ అనే వెబ్ సిరీస్ లలో నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్ లో రూపొందుతున్న ప్రెట్టీ గర్ల్ వెబ్ సిరీస్ ఫస్ట్ లుక్ ఇటీవలే విడుదలైంది. జ్యోతి రాయ్ బాత్ టబ్ పై కూర్చుని ఉన్న పోస్టర్ కు భారీ రెస్పాన్స్ వస్తోంది.

# అల్లు అర్జున్.. పుష్ప తరువాత ఒకేసారి రెండు!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి అని నాన్ స్టాప్ గా షూటింగ్లో అయితే పాల్గొంటున్నాడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి అని నాన్ స్టాప్ గా షూటింగ్లో అయితే పాల్గొంటున్నాడు. ఇక సుకుమార్ కూడా అదే స్పీడ్ లో కంటెంట్ పర్ఫెక్ట్ గా వచ్చేలా తన పని తాను చేసుకుంటూ వెళుతున్నాడు. సినిమాను ఆగస్టు 15 రిలీజ్ చేస్తామని మేకర్స్ ఇదివరకే చాలాసార్లు క్లారిటీ ఇచ్చింది. కొన్నిసార్లు ఈ విషయంలో రకరకాల గాసిప్స్ ఫ్యాన్స్ లో కంగారును కలిగించినప్పటికీ అందులో ఎలాంటి టెన్షన్ అవసరం లేదు అని ఎప్పటికప్పుడు రిలీజ్ డేట్ పై క్లారిటీ ఇస్తూనే ఉన్నారు. ఫ్లవర్ కంటే సుకుమారంగా.. ఇక పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ తదుపరి సినిమాను

ఏ దర్శకుడితో వెంటనే మొదలుపెడతాడు అనేది కాస్త సస్పెన్స్ ని క్రియేట్ చేస్తోంది. ఇదివరకైతే త్రివిక్రమ్ తో నెక్స్ట్ సినిమా దాదాపు ఫిక్స్ అయినట్లే అని హారిక హాసిని గీతా ఆర్ట్స్ కాంబినేషన్ లోనే అల్లు అర్జున్ మరో సినిమాను త్వరగానే మొదలుపెట్టే అవకాశం ఉన్నట్లుగా కథనాలు వెలువడ్డాయి. ఇక ఊహించిన విధంగా లిస్టులోకి తమిళ దర్శకుడు అట్లీ పేరు రావడంతో మళ్లీ బన్నీ లైనప్ లో మార్పులు వచ్చాయి. ఇక ముందుగా అట్లి ప్రాజెక్టును సన్ పిక్చర్స్ లో మొదలుపెట్టి అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుకు అల్లు అరవింద్ కూడా సహనిర్మాతగా ఉండే అవకాశం ఉంది. ఇక మరోవైపు త్రివిక్రమ్ కూడా బన్నీ కోసం ఒక కథను సిద్ధం చేసి ఉంచాడు. ఇక అన్ని అనుకున్నట్లు జరిగితే అట్లీ ప్రాజెక్ట్ మొదలుపెట్టిన ఒక రెండు మూడు నెలల తర్వాత త్రివిక్రమ్ సినిమాను కూడా పట్టాలు ఎక్కించే అవకాశం ఉంది. ఇక వచ్చే ఏడాది సమ్మర్ లో అట్లీ సినిమాను పూర్తిచేసే ఆ తర్వాత అదేఏ ఏడాది అక్టోబర్ నాటికి త్రివిక్రమ్ సినిమాను కూడా సిద్ధం చేసే ఆలోచనలో ఉన్నారు.

అన్ని అనుకున్నట్లు కుదిరితే ఈ రెండు సినిమాలు కూడా వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావచ్చు. కార్తికేయ మళ్ళీ స్పీడులోనే.. ప్రస్తుతం పుష్ప సినిమాతో ఎలాగైనా బాక్స్ ఆఫీస్ వద్ద గ్రాండ్ సక్సెస్ అందుకోవాలని చూస్తున్నాడు. దాదాపు 1000 కోట్లు టార్గెట్ అయితే ఫిక్స్ చేసుకున్నారు. ఆ దిశగా సినిమా ప్రమోషన్స్ కూడా చేయబోతున్నారు. ఇక దర్శకుడు అట్లీ ఇదివరకే జవాన్ సినిమాతో వెయ్యి కోట్ల బాక్సాఫీస్ సక్సెస్ అందుకున్నాడు కాబట్టి బన్నీతో చేయబోయే సినిమా కూడా హై రేంజ్ లో ఉంటుంది అని చెప్పవచ్చు. మరి త్రివిక్రమ్ ప్రాజెక్టు ఎలాంటి హైప్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# రౌడీ హీరో సాలిడ్ ఆన్సర్ ఇచ్చేందుకు సిద్ధం..!

ఫ్యామిలీ స్టార్ రిజల్ట్ తో మరోసారి ఆలోచనలో పడ్డ విజయ్ దేవరకొండ తన సినిమాల ఫెయిల్యూర్ పై స్పెషల్ ఫోకస్ చేస్తున్నాడు. ఫ్యామిలీ స్టార్ రిజల్ట్ తో మరోసారి ఆలోచనలో పడ్డ విజయ్ దేవరకొండ తన సినిమాల ఫెయిల్యూర్ పై స్పెషల్ ఫోకస్ చేస్తున్నాడు. టాక్సీవాలా తర్వాత విజయ్ దేవరకొండ సాలిడ్ హిట్ కొట్టిన సినిమా లేదు. డియర్ కామ్రేడ్, వరల్డ్ ఫేమస్ లవర్, లైగర్ 3 సినిమాల ఫలితాలు తెలిసిందే. పాన్ ఇండియా లెవెల్ లో లైగర్ డిజాస్టర్ కా బాప్ అనిపించుకుంది. ఆ తర్వాత వచ్చిన ఖుషి జస్ట్ ఓకే అనిపించుకున్నా విజయ్ దేవరకొండ మార్క్ వసూళ్లను చూపించలేకపోయింది. %శ్రీంశీ =ఝు౧% - బుట్ట బొమ్మకి మళ్లీ హ్యాండ్ ఇచ్చారా..? సినిమాల ఫలితాలతో తన పంథా మార్చాలని ఫిక్స్ అయ్యాడు విజయ్ దేవరకొండ. అందుకే తన నెక్స్ట్ సినిమాకు పర్ఫెక్ట్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. గౌతం తిన్ననూరితో విజయ్ దేవరకొండ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ సినిమాను సూపర్ హిట్ బ్యానర్ సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్నారు. కెరీర్ లో విజయ్ దేవరకొండకు కావాల్సిన ఎమర్జెన్సీ హిట్ అందించేందుకు కృషి చేస్తున్నారు. విజయ్ దేవరకొండ కూడా గౌతం తిన్ననూరి సినిమా కోసం పూర్తి ఫోకస్ పెట్టేందుకు రెడీ అవుతున్నాడట. సినిమాను ఎక్కడ తగ్గకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నాడట




# ఎర్రగౌనులో కిర్రాకు ఫోజులతో రెచ్చగొడుతోంది సీరత్



రెడ్ హాలి లుక్ లో గుబులు రేపుతోంది. రివీలింగ్ ఔట్ ఫిట్ లో సీరత్ తన ఎద సౌందర్యాన్ని ఆరాంగా ప్రదర్శించింది. బోల్డ్ ఫోటోషూట్లతో అందాలు ఆరబోయడంలో యువనాయికలు ఒకరితో ఒకరు పోటీపడుతున్నారు. ఈ కాంపిటీషన్ అన్ లిమిటెడ్ ట్రీట్ కి తెర తీస్తోంది. ఇన్ స్టా సహా రకరకాల మాధ్యమాల్లో చక్కనమ్మల బోల్డ్ ఫోటోషూట్లు వైరల్ గా మారుతున్నాయి. ఇప్పుడు సీరత్ కపూర్ తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ ని ఒక రేంజులో షేక్ చేస్తోంది. సీరత్ రెడ్ హాలి లుక్ లో గుబులు రేపుతోంది. రివీలింగ్ ఔట్ ఫిట్ లో సీరత్ తన ఎద సౌందర్యాన్ని ఆరాంగా ప్రదర్శించింది. ఎర్రగౌనులో కిర్రాకు ఫోజులతో మతులు చెడగొడుతున్న సీరత్ పై యూత్ జోష్ ఫుల్ కామెంట్లతో చెలరేగుతున్నారు. సీరత్ ఇటీవల టాలీవుడ్ లో కెరీర్ పరంగా బిజీ అవుతోంది. ఈ భామ ఆరంభం కొరియోగ్రాఫర్ గా కెరీర్ ప్రారంభించి, అటుపై కథానాయికగా మారి తన కెరీర్ ని సుస్థిరం చేసుకుంటోంది. ఫ్లవర్ కంటే సుకుమారంగా.. ఇటీవలి కాంపిటీషన్ లో తనను తాను నిలబెట్టుకునేందుకు సీరత్ వరుస ఫోటోషూట్లతో అగ్గి రాజేస్తోంది. ఇన్ స్టా వేదికగా సీరత్ ఫోటోషూట్లకు అద్భుత స్పందన వస్తోంది. తాజాగా షేర్ చేసిన రెడ్ హాట్ డిజైనర్ లెహంగాలో సీరత్ కాస్త హద్దు మీరి అందాలను ఆరబోసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా కానీ, ఈ లేటెస్ట్ ఫోటో ఇంటర్నెట్ ని షేక్ చేస్తోందనేది కాదనలేని నిజం.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com